తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
25 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

✧బండి సంజయ్ సహకరిస్తున్నారు ✧ ప్రజల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత.. మంత్రి పొన్నం వెల్లడి

✧కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి మహాశక్తి అమ్మవారిని దర్శించుకున్న పొన్నం..

## కరీంనగర్ అభివృద్ధి కోసం

# కలిసి పనిచేస్తున్నాం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**
హుస్నాబాద్ నియోజకవర్గం సహా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి పనిచేస్తున్నట్లు రాష్ట్ర బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకరిస్తున్నారని చెప్పారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బండి సంజయ్ ఆహ్వానం మేరకు పొన్నం ప్రభాకర్ కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో కలిసి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత 18 ఏళ్లుగా అమ్మవారి మాల వేసుకుని మహా శక్తి ఆలయంలో సర్వేజనా సుఖినోభవ (అందరూ బాగుండాలి) దీక్ష చేపట్టి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బండి సంజయ్ ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు అని పేర్కొన్న పొన్నం ప్రభాకర్ సహృద్భావ వాతావరణంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రిగా ఉన్నందున హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏ సమస్య ఉన్నా బండి సంజయ్ దృష్టికి



తీసుకెళుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంలో కేంద్ర మంత్రి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. తామిద్దరం(బండి సంజయ్, పొన్నం ప్రభాకర్) విద్యార్థి సంఘం నుండి ఎదిగిన నేతలమని, ప్రజల సంక్షేమమే తమ ప్రాధాన్యత అని చెప్పారు. జిల్లా అభివృద్ధిలో మా పాత్ర ఉండేలా పనిచేస్తున్నామని వివరించారు. దేవాలయ దర్శన కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, కాంగ్రెస్ నేతలు, భక్తులు పాల్గొన్నారు.

## హుజరాబాద్ లో అగ్నిప్రమాదం...

అగ్ని ప్రమాదంలో కారు పూర్తిగా దగ్ధం
మంటలార్పిన ఫైర్ సిబ్బంది..
సుమారు నాలుగు లక్షల ఆస్తి నష్టం

**హుజరాబాద్, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి):**
హుజరాబాద్ లోని విద్యానగర్ లోని మల్లికార్జున సూపర్ మార్కెట్ లో ప్రమాదం జరిగింది. కొమురవెల్లి సంతోష్ గత రాత్రి కారు సర్వీసింగ్ చేయించుకుని ఇంటికి వచ్చాడు. ఉదయం పని నిమిత్తం ఆయన శాంట్రో కారు బయటకు తీస్తుండగా ఒకసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన సంతోష్ వెంటనే కారు నుంచి బయటకు వచ్చి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. ఇంకా మంటలు చెలరేగకుండా ఫైర్ సిబ్బంది పూర్తిస్థాయిలో మంటలను ఆర్పారు. సకాలంలో ఫైర్ సిబ్బంది స్పందించడంతో భారీ ఆస్తి నష్టం తప్పింది. సుమారు నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని ఫైర్ సిబ్బందిని అంచనా వేశారు.



# అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### కరీంనగర్ టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**
కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారం రోజు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సందర్శించారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసుల పై సమీక్ష చేసి వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించి అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్ల ను అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించి తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను



బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమం లో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు వన్ టౌన్ రామ్ చందర్ రావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి , త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, ఉమెన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓసీపీ-1 ప్రాజెక్టులో ఘనంగా హెూమం



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 సైట్ ఆఫీస్ ఆవరణలో దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎన్. సుధాకర్‌రా వుదంపతులు హాజరై హెూమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి కాందూరి శ్రీనివాసా చార్యులు, విజయసారథిలు పలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఆనంతరం మద్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ....కార్మిక, కార్మిక కుటుంబాలు, ప్రజలు అమ్మవారు చల్లంగా చూడాలన్నారు. అలాగే ఓసీపీ-1కు నిర్ధేశించి బొగ్గు ఉత్పత్తిని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఉద్యోగులకు సూచించారు. జీఎం దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఓసిపి-1 ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్, గని మేనేజర్, ఆలయ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతియాదవ్, ఏఐటీయూసీ కేంద్ర నాయకులు వైవీ రావు, ఏఐటీయుసి పిట్ సెక్రెటరీ డిటి రావు, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జీటుకు శ్రీనివాస్, పొన్నమనేని వేణుగోపాల్‌రావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛతా హీ సేవా



**గోదావరిఖని, జనంసాక్షి :**స్వచ్ఛతా ప్రమాణాల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందిం చుకోవా లని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు .గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మానవ హారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యాలు దరిచేరవని అన్నారు. చెత్తను రీ సైకిలింగ్ చేయడానికి అనుకూలంగా తడిచెత్త, పొడిచెత్తగా వేరు చేసే పద్దతులను విద్యార్థులకు వివరించి వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, సానిటరీ జవాన్ అశోక్, ఎకో వారియర్స్ ప్రతినిధులు శివకృష్ణ, కరుణాకర్, మహేందర్, కళాశాల అధ్యాపకులు, మెప్మా ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు. కాగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా 'ఏక్ దిన్-ఏక్ ఘంట-ఏక్ సాత్' నినాదంతో గురువారం ఉదయం గోదావరి పుష్కర ఘాట్ వద్ద శ్రమదానం నిర్వహించనున్నారు.

# 'ఖని'లో స్కానింగ్ సెంటర్స్ తనిఖీ

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ



**గోదావరిఖని, జనంసాక్షి :** పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణీశ్రీ గోదావరిఖని ఏరియాలోని స్కానింగ్ సెంటర్స్‌ను బుధవారం తనిఖీ నిర్వహించారు.స్కానింగ్ కేంద్రాలలో రికార్డ్స్ నిర్వహణ.. ఫారం-ఎఫ్‌లను పరిశీలించారు.ఈ రికార్డులను..స్కానింగ్ మెషిన్ స్టోరేజ్ డేటాను 2 సంవత్సరాల వరకు స్టోరేజ్ చేయాలని అని అన్నారు.గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం (పిసిపి ఎన్‌డిటి) ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయమని కోరిన వారికి 3 సంవత్సరాల వరకు జైలుశిక్ష, 10 వేల వరకు జరిమానా విధించనున్నామని అన్నారు.ప్రతి నెల స్కానింగ్ సెంటర్స్ ఫారం-ఎఫ్‌లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఇవ్వాలని ఆమె సూచించారు.

## పంచాయతీ కార్యదర్శికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



**కోరుట్ల సెప్టెంబర్24 (జనం సాక్షి):**కోరుట్ల పట్టణానికి చెందిన కోల. రాజేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు.ఓయు విద్యా విభాగం నుండి ప్రొఫెసర్ మృణాళిని పర్యవేక్షణలో "పర్స్పెక్టివ్స్ ఆఫ్ అంగన్వాడీ టీచర్స్ ఆన్ స్టేటస్ అండ్ క్వాలిటీ ఆఫ్ సర్వీసెస్ ఎక్సటెండేడ్ బై ఐసిడిఎస్ " అనే అంశం పై పరిశోధన పూర్తిచేయగా దీనిని పరిశీలించిన యూనివర్సిటీ పరీక్షల విభాగం అధికారులు డాక్టరేట్ డిగ్రీ ప్రకటించారు.రాజేష్ పలు జాతీయ, అంతర్జాతీయ సెమీనర్లలో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు.రాజేష్ ప్రస్తుతం కథలాపూర్ మండలం పెగ్గర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్నారు.డాక్టరేట్ సాధించిన రాజేష్ ను విప్ ఆది శ్రీనివాస్ , జువ్వాడి నర్సింగరావు , కథలాపూర్ఎంపిడిఓ, ఎంపీవోతోటికార్యదర్శులు, గ్రామ పెద్దలు అభినందించడం జరిగింది.

# జీఎం (కార్పొరేట్) జేసురత్నంకు సన్మానం



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి సంస్థ జీఎం వర్క్‌షాప్ ఎనర్జీ మేనేజిమెంట్ (కార్పొరేట్) కొత్తగూడెం ఫిట్స్ జరల్డ్ జేసురత్నం 37 సంవత్సరాల 9 నెలలు వివిధ హెూదాలలో విధులు నిర్వహించి ఈ నెల చివరన పదవి విరమణ పొందనున్న సందర్భంగా రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయంలో జీఎం లలిత్‌కుమార్ అధ్యక్షతన వివిధ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు పూలమాలలు ..శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఆయన చేసిన పనులను కొనియాడారు.జిఎం మాట్లాడుతూ ఫిట్స్ జరల్డ్ జేసురత్నం సింగరేణిలో అన్ని ఏరియాలలో అందరితో కలవిడిగా కలసిమెలసి ఉండేవారని ప్రత్యేక శ్రద్ధ వహించి కంపెనీకి లాభాలు తీసుకొచ్చారని కొనియాడారు.ఆయన అహర్నిశలు కష్టపడి విధులను ఎంతో నిబద్దతతో చేపట్టారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని అందరం కుడా కంపెని కోసం కష్టపడి పనిచేసి తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఆయన శేషజీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని జిఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎజియం (ఐఇడి)ఆంజనేయులు, ఏరియా ఇంజనీర్ రాంమోహన్‌రావు, డీజీఎం (వర్క్‌షాప్) జితేందర్ సింగ్, సియంవొఐఎ ప్రతినిధి కోలా మల్లేష్, అధికారులు, లక్ష్మిరాజు,రాందాస్ భీమా, మోహన్‌రావు, క్రాంతి, రాకేశ్, వేణు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్



**ముస్తాబాద్ సెప్టెంబర్ 24 (జనం సాక్షి):**హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ జిల్లా సహ కార్యవాహ్ వుచ్చిడి పద్మారెడ్డి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ చీకోడ్ శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పద్మారెడ్డి పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వ శాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచిం చారు. సామాజిక సమరసత ,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధు లు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమం లో 6 నామపూర్ ఉపమండల పరిదిలోని 4 గ్రామాల నుండి 26 మంది గణవేశదారి స్వయంసేవకులు, 6 గురు బాల స్వయం సేవకులు, 14 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు

# మహబూబ్ నగర్ మున్సిపల్ కమీషనర్ పై దాడి శోచనీయం

### మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** మహబూబ్ నగర్ మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డిపై మాజీ ప్రజా ప్రతినిధి బూతులు తిడుతూ దాడి చేయడం శోచనీయమని, అటువంటి వ్యక్తులపై కటిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్, సిబ్బంది దాడిని తీవ్రంగా ఖండించారు .బుధవారం దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడే ఒక అధికారిపై బూతులతో దాడి చేయడం సరైన పద్ధతి కాదని, ఒక అధికారితో ఎలా ప్రవర్తించాలో తెలియని వ్యక్తులపై తక్షణమే ప్రభుత్వ ఉన్నతాదికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, ఇకపై మున్సిపల్ అధికారులపై, సిబ్బందిపై దాడులు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.మహబూబ్ నగర్ కమీషనర్ పై దాడి చేసిన వ్యక్తిని నాన్ బెయిలబుల్ కేసు పెట్టి అరెస్టు చేయాలని అయన ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. పగలు అనక, రేయి అనక ప్రజల కోసం, పట్టణ అభివృద్ధి కోసం కష్టించి పనిచేసే డిపార్ట్మెంట్ మున్సిపల్ మాత్రమేనని, ఇలా దాడి చేసిన వ్యక్తి భవిషత్తులో ఎలాంటి ఎన్నికల్లో పోటి చేయకుండా కటిన చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఈ పోరాటం ఆగదని, ఈ పోరాటాన్ని ఉదృతం చేస్తామని అన్నారు.మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డి వెంట జమ్మికుంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నామని, ఆయనకు జమ్మికుంట మునిసిపల్ పక్షాన సంఘీభావం తెలుపుతున్నామన్నారు.దాడి చేసిన వ్యక్తిపై కటిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ.ఈ వికాస్, జే ఏ ఓ రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, వార్డు ఆఫీసుర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# దత్తత గ్రామంలో కోడి పిల్లల పంపిణీ



**ముత్తారం సెప్టెంబర్ 24(జనంసాక్షి)**పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో షెడ్యూల్ కులాల వారికి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం,కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా వారి ఆధ్వర్యంలో పోషకాహార భద్రత మహిళల స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పెరటి కోళ్ల పెంపకం విధానం పైన అవగాహన తోపాటు మహిళ రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడి డిఆర్డిఏ కాళిందిని హాజరై గ్రామంలో మహిళ అభ్యున్నతి కోసం కేవికే వారు ఏర్పాటు చేసిన పెరటి కోళ్ల పంపిణి కార్యక్రమంలో కెవికే శాస్త్రవేత్త శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,పశువైద్యాధికారి కళ్యాణి, తో కలసి కోడి పిల్లలను పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు అలాగే కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా పోషకాహార భద్రత లో భాగంగా షెడ్యూల్డ్ కులాల ఉపరి ప్రణాళిక కింద పెరటి కోళ్ల పంపిణీని సద్వినియోగం చేసుకొని గ్రామంలోని మిగితా మహిళలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు .అనంతరం డాక్టర్ శాస్త్రవేత్త అమాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం గ్రామాల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి రైతులకు వివరించడమే కాకుండా షెడ్యూల్డ్ ఉప ప్రణాళిక కింద కృషి విజ్ఞాన కేంద్రం కోడి పిల్లలను పంపిణీ చేస్తున్న అసిల్ జాతి మేలైన పెరటి కోళ్ల పెంపకంను గ్రామంలోని రైతులు చేపడుతూ విధానమును ఒక ఉపాధి కలిగే మార్గంగా ఉండాలని అన్నారు.గ్రామ రైతులు వ్యవసాయ ఆధారిత సమస్యలు ఏవైనా ఉంటే కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలను సంప్రదించి వారి నుండి వ్యవసాయ అభివృద్ధికి సలహాలను తీసుకోవాలని సూచించారు. ఈ అసిల్ జాతి కోళ్ళు సంవత్సరానికి 120 నుండి 140 వరకు గుడ్లను పెడుతుందని అలాగే మూడు నెలల్లో రెండున్నర కేజీల బరువు వస్తుందని దీని మాంసం కూడా మంచి రుచి కలిగి మార్కెట్లో అధిక డిమాండ్ కలిగి ఉంటుందని రైతులకు వివరించారు. అసిల్ జాతి కోళ్లకు గుడ్లను పొదిగే గుణము ఉండదని గ్రామంలో ఉత్సాహవంతులైన మహిళలు ముందుకు వచ్చినట్లయితే వారికి కృషి విజ్ఞాన కేంద్రం తరపున 100 నుండి 200 గుడ్లు కెపాసిటీ గల చిన్న హేచరీ యూనిట్ని కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ భాస్కర రావు, డాక్టర్ వినోద్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లీశ్వరి, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు

## నాలుగు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో బుధవారం 4 కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు.
కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబంకు తెలంగాణ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఇస్రోజీ వాడి గ్రామానికి చెందిన మచ్చ సాయిలు, మద్దని రాజయ్య తల్లి బాలవ్వ, దుబ్బాక పెద్ద గంగయ్య, పాల్వంచ మాజీ ఉప సర్పంచ్, అనారోగ్యంతో చనిపోగా ఆ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్, పిడుగు సాయిబాబా, సలీం, మామిళ్ళ రమేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గౌరు, నవీన్ కుమార్, మధని శంకర్, చిన్న మల్లేష్, చెట్కూరి చిన్న సాయిలు, మచ్చ లింగం గంగరాజు, చెట్కూరి నర్సింలు, పర్శరములు. దుబ్బాక నడిపి రాజు, దుబ్బాక దత్తు షేక్ అజీజ్, కొప్పుల స్వామి, చేట్కూరి ప్రణీత్, చెట్కూరి జిమ్ మహిపాల్, కదారీ మహీపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**ముత్తారం సెప్టెంబర్ 24(జనంసాక్షి)** జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించేందుకే ఎన్ఎస్ఎస్ ఆవిర్భావం జరిగిందని విద్యార్థులు ప్రతి ఒక్కరితో సేవా భావంతో ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జంగపెల్లి రాజేశం మాట్లాడుతూ ప్రపంచ మేధావుల ఆలోచనలకు అనుగుణంగా సేవ అనే అంశాన్ని విద్యార్థులకు విద్యార్థి దశ నుండి నేర్పించాలని ఉద్దేశంతో ఏర్పడినదే జాతీయ విద్యా పథకం అని తెలిపారు.1969 సెప్టెంబర్ 24న అప్పటి కేంద్ర విద్యా శాఖ మంత్రి అయిన డాక్టర్ విఆర్ వి కే ఆర్ వి రావు చే ప్రారంభించబడిందని..37 విశ్వవిద్యాలయాలలో 4000 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లుచే కళాశాల స్థాయిలో ప్రారంభించబడిందని తెలిపారు.విద్యార్థులకు విద్యార్థి దశలోనే సామాజిక సేవలు పని భావన పట్ల బాధ్యులను చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించబడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివాదాస్, పూర్ణచందర్,కృష్ణారెడ్డి,లింగమూర్తి,జారుష,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## కేడిసిసి బ్యాంక్ మేనేజర్ మాధవి కి సన్మానం



**సైదాపూర్ సెప్టెంబర్ 24 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని కే డి సి సి బ్యాంక్ మేనేజర్ మాధవి ఇటీవల బదిలీపై రాగా వెన్నంపల్లి సహకార సంఘం అధ్యక్షులు బిల్ల వెంకట్రెడ్డి పిఏసిఎస్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వీడిసిసి బ్యాంక్ సూపర్వైజర్ రాము, పి ఎస్ సి ఎస్ ,సీఈఓ మల్లారెడ్డి, సారబుడ్ల రాజిరెడ్డి, మోలుగురు సంపత్, బండి తిరుపతి, గడ్డం అబ్బయ్య వెంగల కోమల,రాజేశ్వర్ రెడ్డి, సిబ్బంది భాస్కర్ రెడ్డి,సుశీల,అనిల్ రెడ్డి,కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 26 నాడు మెగా క్యాంప్ నిర్వహించబడును




**సదాశివనగర్ సెప్టెంబర్ 24 (జనం సాక్షి).** కార్యక్రమం కింద గీజీహెచ్ కామారెడ్డి నుండి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు డాక్టర్ రాకేష్ పిహెచ్సీ సదాశివనగర్‌కు విచ్చేసి ఆర్థోపెడిక్ ఓపీ నిర్వహించారు. అవసరమైన పరీక్షలు చేయబడగా, రోగులకు మందులు పంపిణీ చేయబడ్డాయి. ఆరోగ్యం, శుభ్రత గురించి అవగాహన కల్పించడంతో పాటు యోగా ప్రయోజనాలు వివరించబడ్డాయి. అలాగే ఎన్‌సీడీ స్క్రీనింగ్ కూడా నిర్వహించబడింది.ఈ క్రమంలో సెప్టెంబర్ 26వ తేదీ పిహెచ్సీ సదాశివనగర్‌లో మేగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడుతుంది. ఇందులో గీజీహెచ్ కామారెడ్డి నుండి 10మంది సీనియర్ డాక్టర్లు పాల్గొని వివిధ విభాగాలలో ఓపీ సేవలు అందిస్తారు. ఈ క్యాంప్‌లో స్త్రీరోగ నిపుణులు (గైనకాలజిస్ట్), జనరల్ ఫిజీషియన్, పిల్లల వైద్యులు (పీడియాట్రిషన్), జనరల్ సర్జన్, ఆర్థోపెడిషియన్, నేత్ర వైద్యులు (ఆప్థల్మాలజిస్ట్), చెవి–ముక్కు–గొంతు నిపుణులు (%ENT% సర్జన్), చర్మ రోగ నిపుణులు (డెర్మటాలజిస్ట్), మానసిక వైద్యులు (సైకియాట్రిస్ట్) మరియు దంత వైద్యులు (డెంటల్ సర్జన్) సేవలు అందిస్తారు.ప్రజలు ఈ సేవలను వినియోగించుకొని లాభం పొందవలసిందిగా మనవి. సిబ్బంది, పిహెచ్సీ సదాశివనగర పాల్గొన్నారు.

## మహితాపూర్ కనకదుర్గ దేవికి:108 భోగాల సమర్పణ



**రాయికల్ సెప్టెంబర్ 24(జనం సాక్షి):**మండలంలోని మహితాపూర్ శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన కనకదుర్గాదేవి మూడవ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు క్యాసనూరి మఠం జగదీశ్వర్ అమ్మవారికి నిత్య కుంకుమార్చన, పంచామృతాలతో అభిషే కం,అర్చన పూజ కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు 108 రకాల నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు.ఇష్టమైన వంటకాన్ని అమ్మవారికి నివేదించడం ద్వారా కోరిన కోరికలు నెరవేరుతాయి అని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాజనాల మధు కుమార్,ఉపాధ్యక్షులు వంగమల్లయ్య ,ప్రధాన కార్యదర్శి శివనితి అమరేందర్,కోశాధికారి నాగిరెడ్డి రఘుపతి,సహాయ కార్యదర్శి దేశవేణి శ్రీనివాస్,మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## రైతుల సహకారంతోనే సంఘం అభివృద్ధి

### వెన్నంపల్లి సొసైటీ పర్సన్ ఇంచార్జ్ బిల్లా వెంకట్ రెడ్డి



**సైదాపూర్ సెప్టెంబర్ 24( జనం సాక్షి)** రైతుల సహకారంతోనే సంఘం అభివృద్ధి సాధ్యమవుతుందని వెన్నంపల్లి ప్రాథమిక సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి బిల్లా వెంకట్ రెడ్డి అన్నారు. సైదాపూర్ మండలం వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం చైర్మన్ అధ్యక్షతన అర్ధ వార్షిక మహా జనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సిఈఓ మల్లారెడ్డి సంఘం లావాదేవిలను చదివి వినిపించారు. సంఘం పరిధిలోని ఆరేపల్లి, సోమారం, లస్మన్నపల్లి, ఎక్లాస్పూర్, వెన్నంపల్లి గ్రామాలకు చెందిన 574మంది రైతులకు రూ. 5కోట్ల 67లక్షల 32వేలు చెల్లించటం జరిగిందన్నారు. అలాగే 73మంది రైతులకు రూ. 2కోట్ల 49లక్షల 42వేలు చెల్లించటం జరిగిందన్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. యూరియా సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునేందు రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండెటి శ్రీనివాస్, డీసీఓ నోడల్ అధికారి శ్రీనివాస్, కేడిసిసిబి మేనేజర్ మాధవి, సూపర్వైజర్ రాము, సిఈఓ మల్లారెడ్డి, డైరెక్టర్లు రాజేశ్వర్ రెడ్డి, సంపత్, అబ్బయ్య, తిరుపతి, రాజిరెడ్డి, సౌందర్య, కనుకయ్య, కోమళ, మొహన్ రావు, రాంరెడ్డి, అసిస్టెంట్ సీఈవో భాస్కర్ రెడ్డి సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీల అనుమతి పత్రాలు కోరిన బిఆర్ఎస్



**ముస్తాబాద్ సెప్టెంబర్ 24( జనం సాక్షి):**ముస్తాబాద్ పట్టణ కేంద్రం లోని ప్రధాన రహదారి కి ఇరువైపులా మరియు డివైడర్ పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల అనుమతి పత్రాలు ఇవ్వవల్సింది గా గ్రామ పంచాయతీ కార్యదర్శి గారిని సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ జి(1) ద్వారా కోరడం జరిగింది .ఇట్టి కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్ , బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఎండి.నవాజ్ బిఆర్ఎస్వి నాయకులు ప్రశాంత్, గుణశేఖర్, మహేష్,అజయ్,రాజు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్

## కార్మికుల శ్రమను ప్రభుత్వం దోచుకుంది
## రూ.4వేల కోట్లు ఏం ఖర్చు చేశారో చెప్పాలి
## రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, జనంసాక్షి :**మాజీ సీఎం కేసీఆర్ ఆర్థిక అవకాశాలు ఇవ్వడం..కుటుంబంలో తల్లిదండ్రులకు వైద్యం.. కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మహానాయకుడని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 420 హామీలను ఇచ్చి ప్రజలను ఏ విధంగా వంచించి..మోసం చేసిందో సింగరేణి కార్మికులను అదే విధంగా వంచించి..మోసం చేసిందన్నారు. కార్మికులను తప్పుదోవ పట్టించి కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఓట్లు వచ్చే విధంగా నమ్మబలికించి..11డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే కార్మికులను నట్టేట ముంచి శ్రమను దోపిడి చేస్తున్నదన్నారు.ఆనాడు కేసిఆర్ లాభాల వాటా ప్రకటిస్తున్న క్రమంలో 2022- 2023 రూ.2200 కోట్లు లాభం వస్తే అందులో నుండి 32శాతం వాటాగా సింగరేణి కార్మికులకు 711 కోట్ల రూపాయలను లాభాల వాటాగా పంపిణీ చేసిందని చందర్ పేర్కొన్నారు.అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కార్మికులకు ఏదో చేస్తామని నమ్మబలికించి అధికారంలోకి వచ్చిన తరువాత 2023-24లలో రూ.4000 కోట్ల లాభం వచ్చిందని, మరి రూ.4000 కోట్ల లాభం వస్తే అందులో నుండి రూ.798 కోట్లు మాత్రమే లాభాల వాటా ప్రకటించిందని పేర్కొన్నారు. రూ.2000 కోట్లు 2022-23లో వస్తే రూ.711 కోట్ల లాభాల వాటా ప్రకటిస్తే 2023-24లో రూ.798 కోట్లు మాత్రమే ప్రకటించిందని,దాన్ని లెక్క చూసినట్లయితే ఆనాడు 32శాతం అయితే ఈనాడు ఇచ్చిన 2023-24లో 16శాతంగా అడుగుతున్నామని, ప్రశ్నించినందుకు పార్టీ మీద.. ప్రశ్నించిన నాయకుల మీద అవాకులు..చేవాకులు మాట్లాడారన్నారు.సింగరేణి యాజమాన్యాన్ని 2023-24లో రూ.798 కోట్లకు సంబంధించిన దాంట్లో అరవై ఐదు శాతం డబ్బులను పక్కన పెట్టారని,దాంట్లో నుంచి 2288 కోట్ల రూపాయలను పక్కన పెట్టారు.పక్కన పెట్టిన రూ.2000 కోట్ల రూపాయలను ఏం చేశారని చందర్ అన్నారు.ఈ 11 డివిజన్లలో గెలిసిన ఎమ్మెల్యేలు తిన్నారా..? ఇప్పటివరకు సంవత్సరం అవుతుంది అయిన వాటి మీద ఇప్పటివరకు ప్రకటన లేదన్నారు.ఎమ్మెల్యేలకు..మంత్రులకు ఎవరికీ ఎన్ని ముట్టాయో చెప్పాలని డిమాండ్ చేశారు.ఈసారి ఆరు వేల కోట్ల రూపాయలు లాభం వస్తే మళ్ళీ రూ.819 కోట్ల రూపాయలను మాత్రమే కార్మికులకు లాభాల వాటాగా ప్రకటించారన్నారు.అసలు నికర లాభంలో చూసినట్లయితే 12శాతం మాత్రమే లాభాల వాటాగా ప్రకటించినట్టుగా అర్థమవుతుందన్నారు.34శాతం వాటా ఇస్తున్నామని కార్మికులను మభ్యపెట్టారన్నారు.సమస్యలపై తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కొట్లాడుతున్నదన్నారు.ఆనాడు రూ.500 కోట్లతో ఇక్కడ మెడికల్ కాలేజీ పెడితేనే సింగరేణి కార్మికుల శ్రమను వృధా చేస్తున్నారని మాట్లాడిన నాయకుడు..ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎవరి జేబుల్లోకి పోతున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు.రాజీవ్ అభయాస్తం పేరిట, రాజీవ్ సివిల్ అభయాస్తం పేరిట సింగరేణి డబ్బులను ఖర్చు చేశారని చందర్ గుర్తు చేశారు.మెడికల్ కాలేజ్ పెడితేనే లబోదిబోమని మొత్తుకున్న నాయకుడు ఇవన్ని పెడితే మాట్లాడలేదన్నారు.కార్మికులారా ఖచ్చితంగా అడుగడుగున ఈ ప్రభుత్వం చేసేటువంటి నిర్వాకాలను.. వాళ్లు చేసే మోసాలను. .ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపు మాటలను కార్మిక లోకం గమనిస్తున్నదన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా కార్మికులు చైతన్యం కావాలన్నారు.ఈ ప్రాంత కార్మికులందరికీ కూడా తెలియజేస్తూ మీ పక్షాన మా నాయకత్వం అంతా కూడా కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఖచ్చితంగా మీ చెమటకు..మీ కష్టానికి తగినవిధంగా న్యాయం జరుగుతుందని కూడా ఈ సందర్భంగా తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గోపు అయిలయ్యయా దవ్, నీరటి సంధ్యారెడ్డి, కోడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాల పుస్తక నిర్వహణపై శిక్షణ



**సదాశివ నగర్ సెప్టెంబర్ 24 (జనం సాక్షి)** సదా శివ నగర్ మండల స మాఖ్య ఆధ్వర్యంలో బుధ వారం స్థానిక రైతు వేది కలో వివో లకు పుస్తక నిర్వాణపై శిక్షణ కార్యక్ర మం. సమాఖ్య అధ్యక్షు రాలు బాలం బాయ్ అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎం జి రామచందర్ గ్రామ సంఘంలో ఎలాంటి పుస్తకాలు నిర్వహించాలి సమావేశాల నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగింది . ముఖ్యం గా తీర్మానం పుస్తకము నగదు పుస్తకము బ్యాంకు ఆర్థిక లావాదేవీలు సక్రమంగా నిర్వహిం చాలని వివో లకు సూచించారు. గ్రామ సంఘం రికార్డులను పగడ్బందీగా భద్రపర చాలని వివో ఏ లను కోరారు. ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షురాలు బలం భాయ్ మాట్లా డుతూ గ్రామ సంఘాల సమావేశాలు గ్రామస్థాయిలో సక్రంగా నిర్వహించి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీఎం ప్రసాద్ సార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో బ్యాంకు నుండి / గ్రామ సంఘాల నుండి. చిన్న సంఘాల నుండి తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని. బ్యాంకు లింకేజీ నిర్దేశించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని. వివో ఏ లను కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు అంజా గౌడ్ ప్రతాప్, అకౌంటెంట్ రమేష్ గ్రామ సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

## ప్రాథమిక వసతుల కోసం మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**రాయికల్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):**మున్సిపల్ కార్యాలయానికి సమీపంలో గల 3వ వార్డ్ శివాజీ నగర్ కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కి వినతి పత్రం సమర్పించారు.వార్డులో ఇప్పటికీ సి.సి. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు లేకపోవడంతో వర్షాకాలంలో బురద, మురుగు సమస్యలు అధికమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేకపోవడం వలన రాత్రివేళ బయటకు వెళ్ళడం కష్టమవుతోందని నివాసులు తెలిపారు. చిన్నపాటి వర్షానికి బుడగమయమై పాఠశాలకు వెళ్లే విద్యార్థుల వ్యాన్లు, టాక్సీలు మట్టిలో దిగబడుతున్నాయని,కనీస సౌకర్యాలు కల్పించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులు త్వరితగతిన చేపట్టాలని వారు కమిషనర్‌ను కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వారితో మాట్లాడుతూ.. రాయికల్ పట్టణంలో ఎక్కడెక్కడ సిసి రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల అవసరాలు ఉన్నాయో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, ఖచ్చితంగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.వినతి పత్రం సమర్పించిన వారిలో గంగవ్వ, మానస,రమ,జ్యోతి, లక్ష్మి,లత,జయసుధ,పద్మ, రజిత,శ్వేత తదితరులు ఉన్నారు.

## ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్‌డే




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం ఘనంగా ఎన్ఎస్ఎస్ డేను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్గొని ఎన్ఎస్ఎస్ మరియు దాని ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అనేది ఒక సేవా కార్యక్రమం అని ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ లో పాల్గొని సమాజానికి సేవ చేయడంలో ముందుండాలని పేర్కొన్నారు ఎన్ ఎస్ ఎస్ లో భాగంగా బుధవారం విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ కలిసి ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, డీన్ నవీన్ కుమార్, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, ప్రోగ్రాం ఆఫీసర్స్ లింగం, నర్సారెడ్డి ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**మంథని, (జనంసాక్షి) :** మంథని బిజెపి పార్టీ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కమాన్పూర్ మండల అధ్యక్షున కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో మంథని లో 20 మంది బిజెపి సైనికులు రక్త దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నల్ల మనోహర్ రెడ్డి, పెద్దపెల్లి జిల్లా మాజి అధ్యక్షులు చెందుపట్ల సునీల్ రెడ్డి , చల్ల నారాయణరెడ్డి , పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము మట్ట శంకర్ వడ్లకొండ తిరుపతి జంగపల్లి అజయ్ మల్లారపు అరుణ్ కుమార్ పంతకాని విశ్వతేజ ఇరువురాల భానుచందర్ పిల్లి చంద్రయ్య పిడుగు రమేష్ గట్టు శ్రీనివాస్ జంగపల్లి సారయ్య ఆసం శ్రీనివాస్ జంగపల్లి శ్రీనివాస్ మండల సంతోష్ బట్టి వంశీ కాంపెల్లి శరత్ ఆరెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే
### దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** దుర్గా మాత అమ్మవారి దీవెనలు, ఆశీ స్సులు అందరిపై ఉం డాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా కమాన్‌పూర్ మం డలం పేరపల్లి గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గామా తను ఆయన దర్శించుకుని ప్రత్యే క పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్బంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పేరపెల్లి గ్రామంలో నూనె నాగరాజు ఇటివల మరణించగ వారి కుటుంబాన్ని బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. అలాగే భీఆర్ఎస్ పార్టీ నాయకులు బోగే తిరుపతి తండ్రి పోసమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పుట్ట మధు పరామర్శించారు.

# 28 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు

### కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణరావు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం అందుగులపల్లి మరియు దేవునిపల్లి గ్రామాల్లో బుధవారం 28 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజీలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేసి వాటి నిర్మాణాలకు ముగ్గులు పోసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి రాజీవ్ రహదారి నుండి దేవునిపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ రూ. 5 కోట్లు మంజూరు చేసి బి.టి రోడ్డు నిర్మించడం జరుగుతుందని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోళ్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేస్తున్నట్లు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్డు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎంపీపీ సందనవేణి సునీతు రాజేందర్ యాదవ్, ప్రభుత్వ అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, అరె సంతోష్, చింతపండు సంపత్, బొక్కల సంతోష్, అర్కూటి సంతోష్, దొడ్డటి రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మణ్, అశోక్, కార్యకర్తలు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిని అసైన్మెంట్ భూమిగా మార్చారు

### బద్దం నడిపి గంగాధర్ ఆవేదన



**ఆర్మూర్, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి):** నా వ్యవసాయ భూమికి చెందిన సర్వే నెంబర్లను ఇతరులకు మార్పిడి చేయడంతో పాటు పట్టా భూమిని అసైన్మెంట్ భూమిగా మార్చి అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇప్పటికైనా తనకు చెందిన సర్వే నంబర్లను తనకు కేటాయించాలని బాధితుడు బద్దం నడిపి గంగాధర్ చెప్పారు. వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన బద్దం నడిపి గంగాధర్ బుధవారం విలేకరులతో మాట్లాడారు. పడగల్ గ్రామంలో తనకు సర్వేనెంబర్ 657/2అ లో ఒక ఎకరం 30 గుంటలు, 657/3ఆ లో ఒక ఎకరం 15 గుంటల భూమి ఉందన్నారు. వారసత్వంగా వస్తున్న 3 ఎకరాల 5 గుంటల వ్యవసాయ భూమికి చెందిన సర్వే నంబర్ లను అంగు సునీతకు అధికారులు ఎకరాల 5 గుంటల భూమిని తానే సాగు చేసుకుంటున్నానని చెప్పారు. నా భూమికి చెందిన సర్వే నెంబర్లను తప్పుగా అంగు సునీతకు పేరుపై ఉన్నందున వాటిని రద్దుచేసి తిరిగి తనకు కేటాయించాలని ఆయన కోరారు. అదేవిధంగా సర్వే నంబర్లు 657/2/ఆలో 11 గుంటల పట్టా భూమి అసైన్ మెంట్ స్థలంగా మార్చారన్నారు. సర్వే నంబర్ 657/3అ లో 1 ఎకరం ఆరు గుంటల పట్టా భూమిని అసైన్ మెంట్ స్థలంగా మార్చారన్నారు. తన భూమికి చెందిన సర్వే నంబర్ లను సునీత నుంచి తొలగించి తన కేటాయించాలని ఏడెనిమిది సంవత్సరాల నుంచి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న న్యాయం జరగడంలేదని వాపోయారు. కలెక్టర్ ఆర్డీవోలకు సైతం వినతి పత్రాలు ఇచ్చిన రెవెన్యూ అధికారులు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పంట పండించే భూమికి సంబంధించిన సర్వే నంబర్లను అప్పటి అధికారులు ఇతరుల కేటాయించినందున వాటిని తిరిగి తన కేటాయించి న్యాయం చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో తనకు ఆత్మహత్యే గతి అని స్పష్టం చేశారు. తన వ్యవసాయ భూమికి చెందిన సర్వే నెంబర్లను తిరిగి తనకు కేటాయించి జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ న్యాయం చేయాలని ఆయన కోరారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థిని ఎంపిక



**పెద్దపల్లి,సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13 వ తేదీ రోజున జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థిని ఎ.సింధు (9వ తరగతి) సత్తా చాటింది. ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ సింధు ను అభినందించి క్రీడల పట్ల ఆసక్తి ,నైపుణ్యాలు ఉన్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి , ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్, బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# లక్కీడ్రా స్కీంను సద్వినియోగం చేసుకోండి

### బోధన్ డిపో మేనేజర్ బి విశ్వనాథ్



**బోధన్, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి ) :** దసరా పండుగను పురస్కరించుకొని ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీ డ్రాను సద్వినియోగం చేసుకోవాలని బోధన్ డిపో మేనేజర్ బి విశ్వనాథ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, దసరా పండుగ శుభ సందర్భంగా ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీ డ్రా స్కీంను ఈ నెల 27వ తేదీ నుండి అక్టోబర్ 6వ తేదీ వరకు ఉంటుందన్నారు. సెమి డీలక్స్, డీలక్స్, సూపర్ లగ్జరీ, నాన్ ఏసి లహరి, అన్ని ఏసీ సర్వీసులలో ప్రయాణించిన ప్రయాణికులు ఈ లక్కీ డ్రాకు అర్హులన్నారు. ప్రయాణికులు తమ బస్ టికెట్ల వెనుక పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ వివరాలు రాసి ఆ టికెట్లను బస్సు స్టేషన్లో ఏర్పాటుచేసిన లక్కీ డ్రా బాక్స్ లో వేయాలన్నారు. సేకరించిన అన్ని టికెట్లతో అక్టోబర్ 8వ తేదిన మధ్యాహ్నం 4 గంటలకు నిజామాబాద్ రీజినల్ లో లక్కీ డ్రా తీయడం జరుగుతుందన్నారు. రీజియన్ నుండి ముగ్గురు విజేతలను ఎంపిక చేసి గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ. 25000 , రెండవ బహుమతి రూ. 15000 , మూడో బహుమతి రూ 10000 అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు. బోధన్ డిపో నుండి దసరా పండుగను పురస్కరించుకొని రోజువారి సర్వీసులు కాకుండా అదనంగా 58 స్పెషల్ బస్సులు నడుస్తున్నాయని ఇందులో భాగంగా వీటిలో యాభై శాతం అదనపు చార్జీలు విధించబడతాయన్నారు. స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఈ చార్జీలు వసూలు చేస్తారని, డైలీ వారి సర్వీసులో ఎటువంటి ఎక్కువ చార్జీలు వసూలు చేయబడవన్నారు. ప్రయాణికులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ బి విశ్వనాథ్ కోరారు.

# రైతుల సమిష్టి కృషితో అభివృద్ధి బాటలో సహకార సంఘం

### సహకార సంఘం చైర్మన్ దొనకంటి రాజారెడ్డి




**బోధన్, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి ) :** పెంటాకలాన్ సహకార సంఘం పరిధిలోని రైతుల సమిష్టి కృషితోనే సహకార సంఘం అభివృద్ధి బాటలో పయనిస్తుందని సహకార సంఘం చైర్మన్ దొనకంటి రాజారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పెంటాకలాన్ సహకార సంఘం మహాజన సభ చైర్మన్ దొనకంటి రాజారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజారెడ్డి మాట్లాడుతూ, సహకార సంఘం పరిధిలోని గ్రామాల రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తద్వారా సహకార సంఘంకు లాభాలు చేకూరడం జరిగిందన్నారు. ఈ మేరకు వరి కొనుగోలు కేంద్రాలను త్వరగా మొదలు పెట్టాలని, పెంటాకలాన్ ఆఫీస్ నందు మీటింగ్ హాల్ నిర్మించాలని, పెగడాపల్లిలో 2500 మెట్రిక్ టన్నుల గోదాంను నిర్మించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమానికి సహకార సంఘం అధ్యక్షులు దొనకంటి రాజారెడ్డి, ఉపాధ్య క్షులు బుడిమే శివకుమార్, డైరెక్టర్లు యాతాలం దమ్మయ్య, బొల్లపల్లి రాము, సార్గం పోతరెడ్డి, గోజల భూమారెడ్డి, గోనె లస్మవ్వ, కొండపల్లి చిన్న గంగాధర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు డి. సంజీవ్ కుమార్, పెంటాకలాన్ మాజీ సర్పంచ్ రమణ, పెగడాపల్లి మాజీ గ్రామ సర్పంచ్ బర్దిపూర్ మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, పెగడాపల్లి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మా రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణా రెడ్డి, సంఘ కార్యదర్శి షేక్ బాబా, రైతులు పాల్గొన్నారు.

# ఎడపల్లి దుర్గామాత వద్ద అన్నదానం

**ఎడపల్లి, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని దుర్గామాత వద్ద బుధవారం మాజీ ఎంపీటీసీ నాయుడు పోతన్న ప్రవంతి దంపతులు ఆధ్వర్యంలో అన్న ప్రసాదాన్ని నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రంలో దుర్గామాతను ప్రదర్శించి 30 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈసారి వేడుకలను కమిటీ సభ్యులు అంగరంగా వైభవంగా నిర్వహిం చేందుకు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు మహిళల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా మాత ఉత్సవ కమిటీ ప్రతినిధితో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

### పెద్దపల్లి జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :** సేవ పక్వాడ్2025 లో భాగంగా భారత కీర్తి ప్రతిష్టలను విశ్వాంతరాలకు తీసుకెళ్లిన ప్రధాన మంత్రి మోదీ జన్మదినం (సెప్టెంబర్ 17)ని 75 వసంతాలు పురస్కరించుకొన్న సందర్భంగా మంథని పట్టణంలోని బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ హాస్పిటల్ వారిచే రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సేవా పక్వాడ్ కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్య ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము , జిల్లా కార్యదర్శి బిరుదు గట్టయ్య, మండల కన్వీనర్ చిదురాల మధుకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ బోగోజు శ్రీనివాస్, మంథని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ , కమాన్పూర్ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ , ముత్తారం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , రామగిరి మండల అధ్యక్షుడు కొండ లక్ష్మణ్ , వివిధ మండలాల బిజెపి ప్రధాన కార్యదర్శులు, యువ మోర్చా అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, మోదీ అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి డబ్ల్యు ఓ ప్రమీల, ప్రత్యేక అతిథిగా తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టర్ లలిత విచ్చేశారు. కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాలు బతుకమ్మ యొక్క విశిష్టతను పూల యొక్క గొప్పతనాన్ని తెలుపుతాయని, ప్రకృతి ని ఆరాధించు గొప్ప పండుగ ఈ బతుకమ్మ అనీ పేర్కొన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకమైనదని ప్రతి ఆడపడుచు ఈ పండుగను భక్తి భావాలతో మరియు శ్రద్ధాసక్తులతో జరుపుతారని ఈ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు.అతిథులు, కళాశాల బతుకమ్మ సంబరాలకు వారిని ఆహ్వానించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అతిథులు కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, డీన్ నవీన్ కుమార్, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, శంకర్, వైస్ ప్రిన్సిపల్స్ ప్రభాకర్, బాలు మహేంద్ర, రవి, శ్రీధర్, శ్రీవాణి, మీనాబాయి, మహిళా అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆదర్శ రైతు అవార్డు గ్రహీత బోనాగిరి భాస్కర్



**కమ్మర్పల్లి సెప్టెంబర్24 (జనంసాక్షి)** మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన బోనగిరి భాస్కర్ కు జిల్లా ఆదర్శ రైతుగా అవార్డు బుధవారం రోజున లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యం లో బోధన్ మండల కేంద్ర ంలో కమ్మ ఫంక్షన్ హాల్ లో ఐపిఐడి,ఎల్ సి ఓఐ చైర్మన్ ఘట్టమనేని బాబురావు,డిస్ట్రిక్ గవర్నర్ అమర్ నాథ్ రావు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అధునాతన పద్ధతులు ఉపయోగించి అధిక దిగుబడులు సాధిస్తున్న రైతులను గుర్తించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో జిల్లా స్థాయిలో ఆదర్శ రైతులకు అవార్డ్ లు అందజేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఆదర్శ రైతుగా అవార్డు పొందిన బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ రైతుల కష్టాన్ని ప్రతిభను గుర్తించి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా ఆదర్శ రైతులు గా అవార్డులు అందజేయడం గొప్ప విషయమని కొనీయాడారు.ఈ అవార్డు అందుకోవడంతో మరింత బాధ్యతతో అధునాతన పద్ధతులతో వ్యవసాయం చేస్తూ తోటి రైతులను చైతన్యవంతం చేస్తానని అన్నారు.జిల్లా ఆదర్శ రైతుగా ఎంపిక చేసిన కమ్మర్పల్లి లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు భాష్వేశ్వర రావు, శివనారాయన,కమ్మర్ పల్లి లయన్స్ క్లబ్ సభ్యులు సుంకరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్యూకేషనల్ కార్యదర్శిని సన్మానించిన అధికారులు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** సింగరేణి కాలరీస్ ఎడ్యూకేషన్ సొసైటీకి సెక్రెటరీగా నూతనంగా నియమితులైన ఏసీఎం ఎస్. వెంకటాచారిని ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య, ఇతర అధికారులు బుధవారం శాలువాతో సన్మానించారు. సెక్రెటరీగా నియమితులైన తరువాత మొదటిసారిగా ఆర్జీ-2 ఏరియా పర్యటన సందర్భంగా స్వాగతం పలికారు. సింగరేణి కాలరీస్ ఏడుకేషన్ సొసైటీ మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్జీ-2 ఏరియాలోని సింగరేణి కాలరీస్ హైస్కూల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సుజన్ మెహరా, డీజీఎం(ఇఅండ్ఎం) మోహన్ రెడ్డి, ఐఈడీ డీజీఎం మురళీ క్రిష్ణ, ఎస్టేట్స్ అధికారి జే. సునీత, ఐటీ మేనేజర్ అశ్విని, ఏరియా సర్వే అధికారి బ్యాందోపాధ్యాయ్, డివైపీఎం వేణుగోపాల్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మొహమ్మద్, సివిల్ ఈఈ రాజు, సీనియర్ పీఓ ఎస్. సాధన్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలన ద్వారానే కులాల నిర్మూలన జరుగుతుంది

**బి. మల్లేష్**



**బోధన్, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి ) :** దేశంలో పూర్వము ప్రత్యక్షంగా ప్రస్తుతం ప్రత్యక్షంగా పరోక్షంగా శ్రామిక వర్గాన్ని దోపిడీ చేస్తున్న నేటి పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలన ద్వారానే దేశంలో కులాల నిర్మూలన జరుగుతుందని సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలె కుల వ్యవస్థకు వ్యతిరేకంగానూ దాని నిర్మూలనా లక్ష్యంగానూ 1873 సెప్టెంబరు 24న సత్యశోధక సంస్థను ఏర్పాటు చేసి 152 సంవత్సరాలు అవుతుందన్నారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కుల నిర్మూలన లక్ష్యంగా సెప్టెంబరు 24 నుండి సెప్టెంబర్ 30 వరకు ఆచరణాత్మక కార్యక్రమాన్ని చేపట్టి సభలు, సమావేశాలు జరపాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రాకాసిపేట్ లో కుల నిర్మూలనా ప్రచార సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ మన దేశంలో పేద ప్రజలను, శ్రామికులను శ్రమ దోపిడీ చేస్తున్నా పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలన తోనే కులాల నిర్మూలనా జరుగుతుందని వివరించారు. కుల సంఘాల ఏర్పాటు ద్వారా కుల చైతన్యము, కులతత్వం పెరిగి కులాల మధ్యన ఘర్షణకు దారితీస్తుందని దానితో శ్రమజీవుల ఐక్యత దెబ్బతింటుందని తెలిపారు.వర్గ పోరాటాల ద్వారా అయితే శ్రమ దోపిడీకి గురి అయ్యే అన్ని కులాలలోని పేదలందరూ ఒక్కటవుతారని ప్రపంచ పోరాటాల చరిత్ర తెలియజేస్తుందని అలాంటి గొప్ప విప్లవాత్మక మార్పు వర్గ ప్రాతిపదికగా జరిగే వర్గ పోరాటాల ద్వారానే జరుగుతుందని ఈ దృక్పథంతో మనం కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను ఆ గొప్ప విప్లవ లక్ష్యంతో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పట్టణ కమిటీ నాయకుడు ఇర్షద్ అధ్యక్షత వహించగా పట్టణ కమిటీ నాయకులు జి. సీతారాం, పట్టణ కమిటీ నాయకురాలు బీపాషా బేగం లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టి. లాలయ్య, అంజాద్, ఇంద్ర, సంధ్య, సరూప, సవిత, రేణుక,నాగమణి, మంజుల, సుగుణ, రమా, కళావతి, జ్యోతి, సౌజన్య లతో పాటు వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాలలో 15% బోనస్ కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలి

**సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్**



యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 24 (జనంసాక్షి) : సింగరేణి లాభాలలో 15శాతం కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని కోరుతూ సింగరేణి కాలరీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ) ఆధ్వర్యంలో డీవైపీఎం వంశీధర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. అశోక్ మాట్లాడుతూ...సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన లాభాలు సాధించిందని, ఈ లాభాలు పెర్మనెంట్ ఉద్యోగులు మరియు కాంట్రాక్టు కార్మికుల సమిష్టి కృషి ఫలితంగా వచ్చాయని అయినప్పటికీ లాభాల బోనస్ను చెల్లించేటప్పుడు కాంట్రాక్టు కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కాంట్రాక్టు కార్మికులకు 5,500 చెల్లింపుగా ప్రకటించడంతో వారి కృషిని తగిన ప్రతిఫలం అందకపోవడం చాలా విచారకరమన్నారు. పెద్ద కార్మికులు తక్కువ వేతనాలతో ఎలాంటి హక్కులు లేకుండా ఉత్పత్తి ప్రక్రియలో కీలకంగా పనిచేస్తున్నారని అయినప్పటికీ లాభాల్లో వారికి వాటాను నిరాకరించడం అన్యాయమని ఐఎఫ్టీయు డిమాండ్ చేశారు. సింగరేణి లాభాలలో 15శాతం కాంట్రాక్టు కార్మికులకు హక్కుగా చెల్లించాలన్నారు. రాబోయే బతుకమ్మ, దసరా, దీపావళి పండగల సందర్భంలో కాంట్రాక్టు కార్మికులు కనీసం త్రికరణమైన బోనస్తో పొందేల చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఈ అంశంలో పునరాలోచన చేసి తగిన న్యాయం జరిగేలా చూడకపోతే ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ వినతి పత్రం ఇఫ్టూ నాయకులు డి. బుచ్చమ్మ, ఆర్. లక్ష్మి, ఎం. రామ, కే. లావణ్య, భవాని, కే. సదానందం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికలు విద్యాభ్యాసంలో ముందుండాలి

## రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 24 (జనం సాక్షి)** :గిరిజన బాలికల విద్యాభ్యాసానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, గిరిజన బాలికలు విద్యాభ్యాసంలో ముందుండాలని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం దుర్కి శివారులో నూతనంగా నిర్మించిన గిరిజన బాలికల ఇంటర్, డిగ్రీ వసతి గృహాన్ని ఆయన బుధవారం రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి చదువు కోసం బాన్సువాడకు వచ్చే గిరిజన బాలికలకు వసతి లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ వసతి గృహ నిర్మాణంతో సమస్యలు తీరనున్నాయని స్పష్టం చేశారు. అనంతరం బాన్సువాడ, నస్రుల్లాబాద్ మండల బంజారా నాయకులు ఏర్పాటు చేసిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని జగదంబా మాత, సేవాలాల్ మహరాజ్ చిత్రపటాలకు పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అధికారి సతీష్, బీర్కూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు దుర్గం శ్యామల, మాజీ ఎంపీపీ విఠల్, బద్యానాయక్, మోహన్ నాయక్, బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో పారిశుద్ధ్య పనులు

నిజంసాగర్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి) నిజం సాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని మురికి కాలువలను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ డాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ కాలనీలోని రోడ్లపై చెత్తను వేయరాదని సూచించారు. తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బండారి చిరంజీవి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వార్షిక తనిఖీల్లో భాగంగా మాచారెడ్డి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**సస్పెక్ట్ ప్రతి కదలికపై నిఘా పెట్టాలి బాధితులతో గౌరవంగా వ్యవహరించి తక్షణ పరిష్కారం చేయాలి కేసుల నమోదు, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు చేయాలి దేవాలయాలు, ప్రార్థన స్థలాలు, బ్యాంకుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి చేసి, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలిడయల్ 100 కాల్స్‌కి వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలి సిబ్బంది నీతి, నిజాయితీతో బాధ్యతయుతంగా తమ విధులను నిర్వర్తించాలని జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, అన్నారు.భుదవారం మాచారెడ్డి పోలీస్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది అందరితో మాట్లాడడం జరిగింది. సిబ్బంది అన్ని విషయాల గురించి తెలియజేశారు. ఎస్పీ ఎస్ఐ, సిఐ, ఏఎస్పి కు తెలియజేసిన విషయాలు సిబ్బందికి అందరికి తెలిశాయా లేదా అని పరిశీలించినారు. అనతరం పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను మాచారెడ్డి ఎస్సై అనిల్ ని అడిగి తెలుసుకున్నారు.బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు. సస్పెక్ట్ ప్రతి కదలికపై నిఘా పెట్టాలని, నేరాల అదుపుకు పటిష్టమైన గస్తీ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా సిబ్బందిని కేటాయించి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. కేసుల నమోదు, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు చేసి ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉంచాలని సూచించారు. దేవాలయాలు, ప్రార్థన స్థలాలు, బ్యాంకుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. డయల్ 100 కాల్స్‌కి వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, ప్రతి సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.కామారెడ్డి నుండి సిరిసిల్లకు వెళ్లే స్టేట్ హైవే మచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి నివారణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఆదేశించారు.దుర్గా నవరాత్రి సందర్భంగా అవాంచనీయ, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, పోలీసు బందోబస్తు మరియు నైట్ పేట్రోలింగ్‌ను మరింత పెంచాలని సూచించారు.విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్లు తమ గ్రామాలను తరచూ సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు కలిగి నేరాల నివారణకు చురుగ్గా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విధుల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.అలాగే సైబర్ నేరాలను అరికట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు సైబర్ సేఫ్టీపై సూచనలు ఇవ్వాలని, ప్రత్యేకంగాయువతలో సైబర్ అవగాహన పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, మచారెడ్డి ఎస్‌హెచ్‌ఓ యస్ అనిల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**బిచ్కుంద సెప్టెంబర్ (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని ఖత్గావ్ గ్రామంలో బుధవారం నాడు పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు ఈ లబ్ధి చేరలేదని వారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టే వారికి సకాలంలో బిల్లులు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీవన్, రాజు పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగల శంకర్, రాజు పటేల్, పంచాయతీ కార్యదర్శి, రబ్బానీ జుబేర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం



**ముస్తాబాద్ సెప్టెంబరు 24 జనం సాక్షి** ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ అంజలి మాట్లాడుతూ గర్భిణి, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత, 0-5 సం పిల్లలని బరువు తీయడం వారిలో పిల్లలను గుర్తించడం, 3-6 సం పిల్లలకి ప్రీ స్కూల్ విద్యపై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పి.బాలలక్ష్మి, పిల్లలు,తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ను కలిసిన గఫూర్ శిక్షక్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (జనం సాక్షి)** కొత్తగా నియామకమైన తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి నీ రవీంద్రభారతి లో బుధవారం మర్యాద పూర్వకం గా కవి రచయిత గఫూర్ శిక్షక్ కలిశారు. శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా ధైర్య కవచం పుస్తకాన్ని అందిం చారు.అనంతరం తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యం లో నిర్వహించిన కవి సమ్మేళనం లో పాల్గొని కవిత ను వినిపించారు.

## ఇజ్రాయేల్‌లో మచ్చర్ల యువకుల ఆత్మీయ సమ్మేళనం

**ఆర్మూర్, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి):**ఇజ్రాయేల్ కు బతుకు దెరువు కోసం వెల్లిన ఆలూర్ మండలంలోని మచ్చర్ల గ్రామ యువకులు స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం వేడుకగా జరుపుకున్నారు .నిజామాబాద్ జిల్లాలో వైరల్ గా మారి ట్రెండ్ అవుతున్న శాలువా సత్కారాన్ని పరాయి దేశంలో పాటించారు.ఒకరినొకరు సాంప్రదాయంగా రైతన్నల శాలువాతో సత్కరించుకుంటూ ఇజ్రాయిల్ లో ఐక్యతను చాటారు.ఈ సందర్భంగా ఒకరికోసం ఒకరం కష్టసుఖాల్లో నిలబడి ముందుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పస్క సుధాకర్, గోజాల ఉషన్న,భూమరెడ్డి ,రాము,విజయ్, మహిపాల్ ,డేవిడ్,రాజు,భూమేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## అంకాపూర్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక



**ఆర్మూర్, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి):**ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికను లాటరీ పద్ధతిన సక్రమంగా బుధవారం నిర్వహి ంచారు. ఆర్మూర్ రైతు వేదికలో నిర్వహించిన ఎంపికకు ముఖ్య అతిథిగా ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ హాజరైనారు .మొత్తం 299 మంది డబల్ బెడ్ రూమ్ ల ఇండ్లకు దరఖాస్తు చేసుకోగా ఖచ్చితమైన సర్వే నిర్వహించగా 92 మంది లబ్ధిదారులను లాటరీ పద్ధతిన ఎంపిక చేశారు. ఇందులో ముఖ్యంగా వృద్ధులు,వికలాంగులకు ఇబ్బందులు ఏర్పడకుండా బెస్ట్ స్థాయిలోనే డబల్ బెడ్ రూమ్ లను కేటాయించారు. ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ కేటాయింపు జరగడంతో పలువురు ఎంపికైన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మార్వో సత్యనారాయణ,ఎంపీడీవో శివాజీ,ఎంపీఓ శ్రీనివాస్, డిటి సుజాత,ఆర్ఐ దశరథ్, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## జూపాకలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ




**హుజూరాబాద్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):**హుజరాబాద్ మండలం జూపాక గ్రామంలోని బస్టాండ్ కూడలి వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు గురువారం అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగం నిర్మాణ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కేతిరి రాజిరెడ్డి, మాజీ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ రూపిరెడ్డి నిరంజన్?రెడ్డి, గ్రామపెద్దలు చేపూరి ప్రభాకర్, పంజాల బుచ్చయ్య, పంజాల కుమారస్వామి, దాసరి సదయ్య, పంజాల రాజయ్య, ముస్తఫా, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు ఇల్లందుల వెంకట్, ఇల్లందుల రాజు, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ముందస్తు ఏర్పాట్లు



**నిజంసాగర్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి బతుకమ్మ పండుగ సంబరాలకు ముందస్తుగా ఏర్పాటులను చేస్తున్నట్లు నిజంసాగర్ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ తెలిపారు. బుధవారం నాడు మండల కేంద్రంలోని బంజేపల్లి లో బతుకమ్మ సంబరాలను నిర్వహించే ప్రాంతమైన ఉప్పరేణి చెరువు ప్రాంతంలో దారి సరిగా లేకపోవడంతో జెసిబి సాయంతో ముళ్ల పోదలను తొలగించి మహిళలకు బతుకమ్మ సంబరాలు నిర్వహణ లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టారు. నేలను చదనుచేసి ముళ్ళపదలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బతుకమ్మ సంబరాలను నిర్వహణ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించాలని స్పష్టమైన ఆదేశాలు అందడంతో ఈ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో బతుకమ్మ సంబురాలు



**బోధన్, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి )** : బోధన్ పట్టణం పాండుఫారంలోని కేంద్రీయ విద్యాలయంలో బుధవారం బతుకమ్మ సంబ రాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చిన్నారులు ఎంతో ఆలకరించిన రంగురం గుల పూల బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పండుగ ప్రాముఖ్యతను చాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాద్యా యులు సైతం బతుకమ్మ సంబురా లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రావ్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## నేడు ఆది వరాహ స్వామి హుండీ ఆదాయాన్ని లెక్కింపు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామి దేవాలయ హుండీ ఆదాయాన్ని గురువారం ఉదయం 10 గంటల నుంచి లెక్కింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆలయ ఈవో కాంతరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# కరీంనగర్ లోని కోట ఇన్స్టిట్యూట్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

## తెలంగాణ ఆత్మను ప్రతిబింబించేదే బతుకమ్మ పండుగ

## కోట ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** కరీంనగర్ లోని కోట ఇన్స్టిట్యూట్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. విద్యార్థినులు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను అందంగా సిద్ధం చేసి సాంప్రదాయ క్రీడలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి డా. అంజిరెడ్డి చిన్నమైల్ ఎమ్మెల్సీ కోట ఇన్స్టిట్యూట్ చైర్మన్ డా. డి. అంజిరెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి తెలంగాణ సంస్కృతి వైభవాన్ని విశదీకరించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే అసాధారణ పండుగ అని డాక్టర్ అంజిరెడ్డి చిన్నమైల్ పేర్కొన్నారు. తెలంగాణ సాంస్కృతిక సంపదను కాపాడి నిలబెట్టిన మన పూర్వీకులకు సమాజం ఎప్పటికీ ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ పండుగలో ప్రతి పువ్వు ఒక చరిత్రను, ఒక భావాన్ని సూచిస్తుందని అంజిరెడ్డి చిన్నమైల్ వివరించారు. బతుకమ్మ కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది ప్రకృతి పట్ల గల గౌరవం, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక. మహిళలు కుటుంబానికి, సమాజానికి ఆధారం. వారిని గౌరవించడం మనందరి బాధ్యత అని డాక్టర్ అంజిరెడ్డి చిన్నమైల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మ గుర్తింపు పొందడం ప్రతి తెలంగాణవాడికి గర్వకారణమని తెలిపారు.భారతదేశం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే తెలంగాణ మట్టిని పరిరక్షించడమే కాకుండా, ఆచారవ్యవహారాలను, సంస్కృతిని కొత్త తరానికి అందించాల్సిన అవసరం ఉందని కళాశాల చైర్మన్ డా. అంజిరెడ్డి గుర్తుచేశారు. పల్లెలో పుట్టిన సంప్రదాయాలను పట్టణాల వరకు చేర్చడం, వాటిని ఆచరించడం భవిష్యత్ తరాల భాద్యతగా విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జానపద గీతాలు, బతుకమ్మ చుట్టూ నృత్యాలు, పల్లెవాతావరణాన్ని తలపించే సాంప్రదాయ విందులు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# జమ్మికుంట నాయిని చెరువు గండిని పూడ్చండి..

**జమ్మికుంట, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని నాయిని చెరువుకు వర్షాకాలం ప్రారంభ దశలో వర్షాలు ఎక్కువ కురిసి వరద నీరు రావడంతో చెరువు నిండి కట్ట తెగిపోయే ప్రమాదం ఉన్నదని, అలాగే చెరువు నిండడం వలన గృహ సముదాయాలకు నీరు వచ్చే ప్రమాదం ఉన్నందున మున్సిపల్ అధికారులు చెరువు కట్టకు గండి కొట్టారు. ఇప్పుడు వర్షాలు తగ్గుముఖం పట్టి మీద నుండి వచ్చే వరద నీరు తగ్గడంతో చెరువులో ఉన్నటువంటి నీరు పూర్తిగా బయటకు వెళ్లే ప్రమాదం ఉన్నదని,తక్షణమే అట్టి గండిని పూడ్చివేయాలని లేకుంటే నీరు పూర్తిగా బయటకు వెళుతుందని రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అట్టి ప్రదేశాన్ని పరిశీలించి గండిని పూర్చాలని వారు కోరుకుంటున్నారు.

### బతుకమ్మ సంబరాలు సందర్భంగా


# చెరువుల వద్ద కాపలాగా మత్స్య కార్మికులు ఉండాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (జనం సాక్షి)** జిల్లాలోని అన్ని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులకు, కార్యదర్శులకు మరియు అధ్యక్షులు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు తెలియజేయునది తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ సంబరాలు 21 నుండి 30 వరకు ప్రతి గ్రామములో నిర్వహిస్తున్నందున మీరు మీ సభ్యులు బతుకమ్మ వదిలే చెరువుల వద్ద బతుకమ్మ ఆడే మహిళలకు పిల్లలకు ఎటువంటి ప్రమాదం జరుగకుండా స్థానిక చెరువుల వద్ద ప్రతి రోజు సాయంత్రం ప్రతి సంఘానికి 5 లేదా 10 మంది స్థానిక గ్రామ కార్యదర్శితో సమన్వయం చేసుకొని మహిళలు ఆడే బతుకమ్మ పండుగని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కోల్‌కత్తాలో జేబీసీసీఐ.6వ స్టాండర్డైజేషన్ సమావేశంలో ఐ ఎన్ టి యు సి..

## ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్..

**గోదావరిఖని, జనంసాక్షి :** కోల్‌కత్తాలో రేపు జరగబోయే పి ఎల్ ఆర్ దీపావళి బోనస్‌పై జేబీసీసీఐ. 6వ స్టాండర్డైజేషన్ సమావేశంలో దేశంలోని అతిపెద్ద కార్మిక సంఘటనా సంస్థ అయిన ఐ ఎన్ టి యు సి పాల్గొననుంది.ఐ ఎన్ టి యు సి పాల్గొనకుండా చేయాలని కొన్ని యూనియన్లు చేసిన కుట్రపూరిత ప్రయత్నాలను కోర్టు ఖండించింది. అదేవిధంగా, ఐ ఎన్ టి యు సి ను హేళన చేసిన మరికొన్ని యూనియన్లకు గట్టి సమాధానం చెబుతూ, కోర్టు ఈ రోజు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సమావేశంలో ఐ ఎన్ టి యు సి అనుబంధ ఐ ఎన్ ఎం ఎస్ ఫెడరేషన్ తరఫున అధ్యక్షుడు అనూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి ఎస్ క్యూ జామా, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొననున్నారు.కోర్టు తీర్పుపై దేశవ్యాప్తంగా ఐ ఎన్ టి యు సి శ్రేణులు, కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధిత కుటుంబాలకు సాయం..

గంభీరావుపేట సెప్టెంబర్ 24 (జనం సాక్షి):

ఎల్లారెడ్డిపేట, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సహకారంతో ఇటీవలి వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు సాయం అందించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లాలో సుమారు 13 లక్షల రూపాయల విలువైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఎల్లారెడ్డిపేట మండలంలో 25 కుటుంబాలకు, గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామంలో 18 కుటుంబాలకు, మరియు గంభీరావుపేటలో 8 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5,000 రూపాయల విలువైన 27 రకాల నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండ రాములు, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బద్రేశం, జోన్ చైర్ పర్సన్ కోట సతీష్, పి.డి.జి. అనంతుల శివప్రసాద్, జి.ఎల్.టి. కోఆర్డినేటర్ ఇనగుర్తి రమేష్, ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ బాధ్యులు నందికిషన్, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, పయ్యావుల రామచంద్రం, కొమిరిశెట్టి తిరుపతి, నాయిని భాస్కర్ రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, రావుల ముత్యం రెడ్డి, గొర్రె మల్లేష్, పెంజర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## మాజీ వైస్ ఎంపీపీ ఈ. గంగాధర్



**ఆర్మూర్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** ఆర్మూర్ రైతాంగం పండించిన మొక్కజొన్నలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని మాజీ వైస్ ఎంపీపీ, బిఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ఈ.గంగాధర్ చెప్పారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మక్కలకు రూ. 2,400లకు మద్దతు ధర ప్రకటించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులకు క్వింటాలుకు రూ. 1600 నుంచి 1900లకు విక్రయిస్తున్నారని తెలిపారు. మక్కలకు గిట్టుబాటు ధర లభించక క్వింటాలుకు రూ. 500 నుంచి 800 రైతులు నష్టపోతున్నారని చెప్పారు.కొన్ని గ్రామాలలో ఆరబెట్టిన మక్కలు వర్షానికి తడిసి దెబ్బతిన్నాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ చూపి మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించాలని లేనిపక్షంలో రైతులు ఆందోళన బాట పడతారని హెచ్చరించారు.

### నియోజకవర్గ అభివృద్ధికి

# సహకరించాలని వినతి

నిజంసాగర్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి)

వెనుకబడిన ప్రాంతమైన జుక్కల్ నియోజకవర్గానికి ప్రత్యేక ప్యాకేజీ సమకూర్చి జుక్కల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా సహకరించాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు వినతి పత్రం అందించినట్లు జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తెలిపారు. బుధవారం నాడు ఆయన కార్యాలయంలో జుక్కల్ నియోజకవర్గం పరిస్థితులను వివరించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మల్లూరు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ఎన్నారై భుజంగారి భాస్కర్ రెడ్డి ఉన్నారు.



# కుటుంబ విలువల పరిరక్షణకు హిందువులు నడుం బిగించాలి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** కుటుంబ విలువల పరిరక్షణకు ప్రతి హిందువు నడుము బిగించాలనీ ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తి కొండ రాజశేఖర్ అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్. భాగ్యనగర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక భాగ్యనగర్ దుర్గా మాత మండపం లో విజయదశమి ఉత్సవం జరిగింది. ఈ ప్రోగ్రాంకు ప్రధాన వక్త గా హాజరైన గుత్తి కొండ రాజశేఖర్ మాట్లాడుతూ... 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ముఖ్య అతిథి గా హాజరైన చిదుర సురేష్ మాట్లాడుతూ... ఆర్ ఎస్ ఎస్ వందేళ్లుగా రాజ్యాంగ బద్ధంగా ఈ దేశ అభ్యున్నతి కొరకు పనిచేస్తుందని చెప్పారు. వ్యక్తిత్వ నిర్మాణానికి, దేశ నిర్మాణానికి కుటుంబమే ఆధారమని ఆయన వివరించారు. ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు ఆర్ ఎస్ ఎస్ చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఈ ఉత్సవం లో ఆర్.ఎస్.ఎస్. జిల్లా సంఘచాలక్ దురిశెట్టి నిరంజనాచారి, కమిటీ సభ్యులు బస్తీ ప్రముఖులు మాతలు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (జనంసాక్షి)** బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మార్గదర్శకత్వంలో జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో బతుకమ్మ పండుగలను నిర్వహించడం జరుగుతుంది. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ పండుగలో విద్య, పే అండ్ అకౌంట్స్, స్టేట్ అడిట్ మరియు ఇంటర్మీడియట్ విద్యాశాఖల ఉద్యోగులు పువ్వులతో ముస్తాబు చేసిన బతుకమ్మలతో సాంప్రదాయక దుస్తులతో హాజరై బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బతుకమ్మ ఆడి అలరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయంలో బతుకమ్మ పండుగకు విశిష్ట స్థానం ఉందని రాష్ట్రవ్యాప్తంగా వైభవంగా జరుపుకుంటున్న ఈ బతుకమ్మ పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.



## దుర్గ మాత దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**- మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం, మాజీ మార్కెట్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్**

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** దుర్గామాత దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ జిల్లా పరిషత్ సభ్యులు బిజెపి నేత గుర్రాల మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ దుర్గామాతను కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం, మాజీ మార్కెట్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు కంకణాల తిరుపతి, కంకణాల సతీష్, పోచవేని భరత్, ఉస్తెంలక్ష్మీనారాయణ, కంకణాల చిన్న కొమురయ్య, కంకణాల కనకయ్య తో పాటు మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 24 జనం సాక్షి.** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాష్ట్ర పండుగ అయినటువంటి బతుకమ్మ పండుగ సంబరాలను మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దసరా సెలవులు ప్రారంభంకానున్న దృష్ట్యా ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరాలు కళాశాలలో జరుపుకున్నారు. విద్యార్థినీలు నూతన దుస్తులు, చీరలు ధరించి సుందరంగా రంగులు రంగులతో బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మలను కళాశాల ప్రాంగణంలో ఉంచి, సౌండ్ సిస్టంతో బతుకమ్మ పాటలకు అనుగుణంగా లయబద్ధంగా బతుకమ్మ ఆటలు అడారు. మహిళా అధ్యాపకులు కూడా విద్యార్థినీలతో కలిసి లయబద్ధంగా బతుకమ్మ ఆటలు అడి సందడిచేసి సంబరాలు జరుపుకున్నారు. అధ్యాపక బృందం బతుకమ్మ సంబరాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాల విద్యార్థులు సైతం కొనసాగే విధంగా బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. విద్యార్థినీల, అధ్యాపకుల బతుకమ్మ ఆటలు అందరినీ అలరించాయి . విద్యార్థులు, అధ్యాపకులు హుషారుగా బతుకమ్మ ఆటలను తిలకించి సందడి చేశారు. అనంతరం గ్రామంలోని ఊర చెరువులో బతుకమ్మలను వదిలారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుల ఎన్నిక

**నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 24 జనంసాక్షి** మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలకు అధ్యక్షులను ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మండలంలోని అచ్చాయిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా బెస్త సాయిలు, చిన్న ఆత్మకూర్ నవీన్, మాసానిపల్లి వరిగే విట్టల్, కన్నారెడ్డి దండు సాయిలు, నాగిరెడ్డిపేట మన్నే వెంకటి, చీనూరు గంపల వెంకన్న, గోలింగాల చికోటి లింగం, అక్కంపల్లి తుమ్మల రాజు, తాండూర్ వేముల సంగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. మండల కమిటీ సభ్యులుగా బెస్త లోకేష్, బండారి సాయికుమార్ గౌడ్, మేకల రామ్ కిష్టయ్య, భయమోల్ల సాయగౌడ్, బుర్ర కాయల బాబు, షేక్ హైమద్, ముత్యాల్లో దేవకుమార్లను ఎన్నుకొనడం జరిగిందని తెలిపారు.

## రాజన్న గుడి గోశాలకు వీధి దీపాల విరాళం

వేములవాడ, సెప్టెంబర్ 24 (జనంసాక్షి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వీధి దీపాలను విరాళంగా అందించారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌కు చెందిన ప్రణమ్య ఎలక్ట్రికల్ (సుమన్ శర్మ) బుధవారం 10 విద్యుత్ వీధి దీపాలను ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్.రమాదేవికి అందజేశారు. వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రఘునందన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. అశోక్ కుమార్ ఉన్నారు. అలాగే రాజన్న ఆలయానికి రూ.1,00,116 విరాళం అందజేశారు. కొత్తపెల్లి సత్యనారాయణ రూ. 1,00,116 విరాళంగా అందించారు. జగిత్యాల జిల్లా బ్రాహ్మణవాడకు చెందిన సత్యనారాయణ ఈ విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయానికి అందజేశారు.



## భక్తాంజనేయ స్వామి, దేవాలయ నిర్మాణానికి, శివుని విగ్రహానికి విరాళం అందజేసిన పడాల అజయ్ గౌడ్

సుల్తానాబాద్, సెప్టెంబర్ 24(జనంసాక్షి) : మండలం లోని దుబ్బపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, బుధ వారం నిర్మాణ పనులను సందర్శించి 11 వేల 116 రూపాయల విరాళాన్ని అందజేశారు. అంతేకాకుండా గర్రెపల్లి గ్రామంలో శివుని విగ్రహ నిర్మాణ పనులను సందర్శించి తన వంతు సహకారంగా పడాల అజయ్ గౌడ్ 20వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పడాల అజయ్ గౌడ్ మాట్లాడుతూ దుబ్బపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి మొత్తం గ్రానైట్ పనుల కోసం ఖర్చు అయ్యే లక్ష రూపాయలు శ్రీ రామ ఎంటర్ప్రైజెస్ సహకారంతో నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. పలు కార్యక్రమా లలో పార్టీలకతీతంగా పలువురు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు

**- ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

సుల్తానాబాద్,సెప్టెంబర్ 24(జనంసాక్షి) :

బతుకమ్మ పండుగ సందర్భంగా బుధవారం, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, స్థానిక పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు సంబంధించి పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, పట్టణ పరిధిలోని బతుకమ్మ ఘాట్ల వద్ద పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించి,ఎలాంటి ఆటుపోటు లేకుండా పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా,ప్రశాంతంగా జరుపుకునేలాగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో,మున్సిపల్ కమిషనర్ తో పాటు రాజ్ కుమార్, శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ కుమార్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# పాతబ్రిడ్జిని కూల్చింది ఎవరు..?



**కామారెడ్డి సిద్దిపేట జిల్లా రహదారి బంద్ అవటానికి కారణం ఎవరు అధికారుల నిర్లక్ష్యమేనా.. మాజీ ఉమ్మడి జిల్లా డిసిసి అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం**

**గంభీరావుపేట సెప్టెంబరు 24 (జనంసాక్షి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట గంభీరావుపేట గ్రామాల మధ్యన మానేరు వాగు పరిశీలించి గతంలో పాత బ్రిడ్జిని కూల్చి నూతన బ్రిడ్జి పనులను ప్రారంభించినప్పటికీ తాత్కాలికంగా పోసిన మట్టి రోడ్డు మానేరు వాగు ఉధృతికి కొట్టుకపోయి సిద్దిపేట కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయి మండల ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం వాగును పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, అధికారులకు తెలిపి వెంటనే ఆ కాంట్రాక్టర్ అగ్రిమెంట్ రద్దుచేసి కొత్తవారికి ఇచ్చి త్వరగా పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 ఏళ్ల క్రితం పాటి రాజం హయాంలో లో లెవెల్ బ్రిడ్జి వేసి ఈ ప్రాంత ప్రజలకు రాకపోకలు కొనసాగే వాని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హై లెవెల్ బ్రిడ్జి కోసం పాత బ్రిడ్జిని కూల్చి మూడేళ్లుగా బ్రిడ్జి పనులు ప్రారంభించినప్పటికీ కాంట్రాక్టర్ మాత్రం పనులను నత్తనడకన చేపడుతూ నిర్లక్ష్యం వహించాడు అట్టి కాంట్రాక్టర్ను వెంటనే అగ్రిమెంటు రద్దుచేసి కొత్తవారికి ఇచ్చి బ్రిడ్జి పనులు తురతి గతిగా చేపట్టి తాత్కాలికంగా మట్టిరోడు వేయించాలని ఈ ప్రాంత ప్రజల రాకపోకలు కొనసాగేలా అధికారు చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్వీర్ వేషాల వెంకటి. అక్కపెల్లి బాలయ్య. . పిట్ల వెంకన్న. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేను చెప్పిందే ఫైనల్.. అన్ని నేనే చూసుకుంటా!

**మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడి జులుం..**

**ముడుపులు ముట్టజెప్పితే తప్ప అనుమతులు ముందుకు సాగనితీరు..**

**ఔషధ నియంత్రణ అధికారిగా అవతారం ఎత్తిన అసోసియేషన్ అధ్యక్షుడు..**

**కోరుట్ల సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**
మెడికల్ షాప్ పెట్టాలంటే ప్రభుత్వ అధికారి డ్రగ్ ఇన్స్పెక్టర్ పరిశీలించి పర్మిషన్ ఇవ్వాలి కానీ ఇక్కడ అధికారి అనుమతులు అవసరం లేదు... అంత నేను చూసుకంటా అంటూ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడి తీరు,జిల్లా ఔషధ నియంత్రణ అధికారిగా ఈ పట్టణానికి వ్యవహరి స్తున్నాడు.కొత్తగా షాప్ తెరవాలన్న,అనుమతులు కావాలన్న అన్ని తానుగా ఉంటూ అధికారి కి ఈ అధ్యక్షుడి ద్వారానే ముడుపులు ముట్టజెప్పాలి. ఏ షాప్ తనికీ చేయాలనేది అధ్యక్షుడు చెప్తేనే జరుగుతుంది.కొత్తగా షాప్ నిర్వహించాలన్న అధికారికి ఈ అసోసియేషన్ అధ్యక్షుడి చేతులు తడిపితేనే ఓపెనింగ్ లేదంటే ముప్పు తిప్పలు పడుడే. ఈ మధ్యకాలంలో కోరుట్ల పట్టణంలో ఒక మెడికల్ షాప్ కొత్తగా ప్రారంభించాలని జగిత్యాల డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించి సంబంధించిన పత్రాలన్ని సమర్పించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుము చెల్లించారు. ఇక్కడే అసలు కథ మొదలైంది.ఆఫీసులో పని చేసే ఒక పొరుగుసేవల ఉద్యోగి సంబంధించిన వారి సమీపబంధువు కార్యాలయం ముందే ఒక జిరాక్స్ సెంటర్ లో కలిసి వెళ్ళమని చెప్పారు.అక్కడికివెళ్లాక కోరుట్ల వెళ్లి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడిని నేను చెప్పినపుడు కలసి అతను చెప్పిన మామూలు ఇవ్వండి అంత అతనే చూసుకుంటాడు.సార్ తో ఆయనే మాట్లాడుతాడు అని పంపించారు.రెండు రోజుల తర్వాత ఫోన్ రానే వచ్చింది..కొత్తగా షాప్ తెరవాలనుకున్న వారు అధ్యక్షుడు వేముల వీర్ భద్రయ్య ను ఆయన నిర్వహిస్తున్న మెడికల్ షాప్ లో కలిశారు. అపుడు వీరభద్రయ్య మీ షాప్ ఓపెన్ చేయాలంటే సార్ ముప్పది వేలు అడిగాడు,అవి ఇవ్వాలి లేకుంటే మీరు షాప్ ఓపెన్ చేయడం కష్టం మీ ఇష్టం సెలవిచ్చాడు. ఏమి చేసేది లేక అతదు అడిగిన ముప్పది వేలు ముట్టజెప్పారు.. ఆ డబ్బులు ముట్టాక కొత్తగా పెట్టే షాప్ వివరాలు అధికారి వలె నోట్ చేసుకున్నాడు. మీరు ఇచ్చిన డబ్బులు సారు కె పోతాయి నాకేం ఇందులో మిగలవు అంటూ సెలవిచ్చాడు. మా యూనియన్ లో మెంబరు షిప్ కోసం అదనంగా ఐదు వేలు కూడా అడుగుతాడు. ఇవన్నీ వీడియో రికార్డింగ్ అవుతున్నట్లు తెలవని అధ్యక్షుడి కి డబ్బులు ఇచ్చేవారు తీసుకుని ఇతగాడు లెక్కిస్తున్నవి ఇవన్నీ సారుకె ముడతాయని,నేను ఎట్లా చెపితే అట్లనే సారు వింటాడు అని విర్రవీగాడు మెడికల్ షాపులను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు మామూలు మత్తులో పడి మెడికల్ షాపుల పర్యవేక్షణను విస్మరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సంవత్సరానికి ఒకసారి కూడా ఈ మందులు అమ్ముతున్నారని ఎంత స్టాక్ ఉన్నదని స్టాకు సంబంధించిన లెక్కలు, బ్రాండెడ్ కంపెనీల మందులా.. నాసిరకం మందులా.. అనే కనీస పర్యవేక్షణ చేయకపోవడం తో మెడికల్ షాపుల నిర్వహణ పై దృష్టి సాధించకపోతే నాసరికం మందుల కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు.పట్టణంలో ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని జనరిక్ మందులను బ్రాండెడ్ కంపెనీల మందులుగా అమ్ముతున్న మెడికల్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోకపోతే ప్రజల ప్రాణాల కు భద్రత ఉండదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి జిల్లాలో ఉన్న మెడికల్ షాపులపై సోదాలు చేసి అధికారి కానరాక పోవడం అధ్యక్షుడు చెపితేనే తనికీలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.అధ్యక్షుడు చెప్పిన మెడికల్ షాప్ ల పైనే అధికారి వస్తున్నాడని, ఈ మధ్య కాలంలో పట్టణం లో ని కల్లూరు రోడ్ లో ఓ అనుమతు లేని



మందుల దుకాణం తనికీ చేసి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడ్డారని ఒక పత్రిక లో వార్త సంచలన అయింది. ఏది ఏమైనా అధ్యక్షుడి జేబులో అధికారి అని గుస గుసలు వినిపిస్తున్నాయి.

**అసోసియేషన్ అధ్యక్షుడి అడుగుజాడల్లో అధికారి!**

దుకాణం పెట్టాలన్న,రెన్యూవల్ కావాలన్న అంతా ఈ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడే చూసుకుంటాడు.ఎవరైనా ఎదురు మాట్లాడితే వారి మందుల దుకాణం తనికీ జరుగుడే..కాదు పోదు అంటే ఏడాది మాములు పెంచుడే. అధ్యక్షుడి మాటే అధికారి మాట.ఆరు నెలలకు ఒకసారి అధికారి అడిగాడు అంటూ ఒక్కో మెడికల్ షాప్ నుండి నాలుగువేల నుండి ఆరు వేలు రూపాయలు వసూలు చేస్తున్నారని సమాచారం అయిన విచ్చల విడిగా అనుమతులున్న లేకున్నా మందులు విక్రయాలు జరుగుతున్నాయని మెడికల్ షాప్ నిర్వాహకులు బహిరంగానే అధ్యక్షుని తీరుని ఎండగడుతున్నారు.

**షాప్ లైసెన్స్ కావాలంటే ఇద్దరి చేతులు తడపాల్సిందే!**

పట్టణంలో మెడికల్ షాప్ పెట్టాలంటే జిల్లా అధికారి నుండి లైసెన్స్ కావల్సి ఉంటుంది. లైసెన్స్ కావాలంటే మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడి జేబు అధికారి జేబు నింపాల్సిందే కాదు కూడదు అంటే ఆ షాప్ కు లైసెన్స్ రాదు.




# రాజన్న ఫిర్యాదు చేసేదెలా..?

**బోర్డుపై విశ్రాంత ఉద్యోగుల ఫోన్ నంబర్లు**

**అలసత్వం వీడని అధికారులు**

**విమర్శిస్తున్న భక్తులు**

శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో అనధికారికంగా డబ్బులు వసూలు చేస్తే ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేసిన బోర్డుపై పదవి విరమణ పొందిన అధికారుల ఫోన్ నెంబర్లు దర్శనమిస్తుండడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఏదైనా సమస్య ఎదురైతే విశ్రాంతి ఉద్యోగులకు చెప్పాలా అనే ప్రశ్నలను భక్తులు లేవనెత్తుతున్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కళ్యాణ కట్టలలో అధికారికంగా నిర్ణయించిన రుసుము మినహాయించి అధికంగా డబ్బులు వసూలు చేసిన వారిపై ఫిర్యాదు చేసేందుకు ఆలయ అధికారులు గోడపై ఒక బోర్డులను ఏర్పాటు చేస్తూ దానిపై ఫోన్ నెంబర్లను నమోదు చేశారు.చాలా ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన బోర్డును అధికారులు మారిన మార్చక పోవడంతో అసలు అధికంగా డబ్బులు వసూలు చేసే కళ్యాణకట్ట తీరుపై ఫిర్యాదు చేసేది ఎలా అంటూ భక్తులు అయోమయం చెందుతున్నారు. ఇప్పటికప్పుడు సమాచారాన్ని మెరుగుపరచాల్సిన ఆలయ అధికారులతో పాటు, సమాచార విభాగం నిద్రమత్తులో ఉన్నట్లు దీనితో అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రస్తుతం అవిభాగం చూస్తున్న అధికారుల ఫోన్ నెంబర్లను నమోదు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి

## చేనేత సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది




**వేములవాడ, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం వేములవాడ పట్టణంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉత్పత్తి, వినియోగదారుల సంఘం లిమిటెడ్ 78 వార్షిక 93 వ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.నేత కార్మికులకు గడిచిన పదేళ్ల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసమని అన్నారు. నేతన్న చేయూత, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలు జమ చేస్తున్నామని అన్నారు.వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,500 మెట్రిక్ టన్నుల నూలు దారం వంద సొసైటీలకు అందించామని అన్నారు.వస్త్ర పరిశ్రమలో ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ, ఐఐహెచ్‌టి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.రైతుల మాదిరిగానే నేత కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతన్న భీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో నమోదు కాబడిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ పథకం ద్వారా ఇప్పటివరకు 15.62 లక్షల మంది చేయడం జరిగిందని అన్నారు.ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

# పేద ప్రజల సంక్షేమనికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

◆ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ ◆ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 39 మంది లబ్ధిదారులకు 13 లక్షల 21 వేల విలువ గల,అర్బన్ మండల పరిధిలో 04 లక్షల విలువ గల 18 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమనికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు.

## బిజెపి నేత ప్రతాప రామకృష్ణ ఫ్లెక్సీ చించివేత

◆ దుండగులను పట్టుకుని శిక్షించాలి

◆ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్



**వేములవాడ, సెప్టెంబర్ 24 (జనం సాక్షి)** వేములవాడ పట్టణంలో బిజెపి నాయకుల ఫ్లెక్సీలను చింపడం కలకలం రేపుతుంది,ఇటీవల భారత ప్రధాని ఫోటోతో ఉన్న ఫ్లెక్సీని చింపివేసిన ఘటన మరువక ముందే నేడు మరో ఘటన చోటుచేసుకుంది దుండగులను పట్టుకుని శిక్షించాలని వేములవాడ పట్టణ బిజెపి నాయకులు కోరారు.వేములవాడ పట్టణంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఫ్లెక్సీ కి గుర్తుతెలియని దుండగులు తూట్లు పొడవడాన్ని పట్టణ బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పట్టణ ఉపాధ్యక్షులు కట్కం శ్రీనివాస్ మాట్లాడుతూ మొన్నటికి మొన్న భారత ప్రధాని మోదీ ఫోటో ఉన్న ఫ్లెక్స్ ని గుర్తు తెలియని వ్యక్తులు చింపివేసిన ఘటన మరువక ముందే నేడు మా ప్రియతమ నేత బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఫోటో ఉన్న ఫ్లెక్సీ పై తుట్లు పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బిజెపి పార్టీ ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది వ్యక్తులు ఈ పన్నాగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని వెంటనే నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

## వరద బాధితులకు లయన్స్ క్లబ్ నిత్యవసర సరుకుల పంపిణీ



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 24, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలం లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో బుధవారం ఇంటర్నేషనల్ సహకారంతో ఇటీవల వరద తాకిడికి గురై అన్ని విధాలుగా నష్టపోయినటువంటి కుటుంబాలకు ఉమ్మడి జిల్లాలో సుమారు 13 లక్షల విలువైన నిత్యావసర వస్తువులు అందించారు. అందులో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని 25 కుటుంబాలకు, గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామంలో 18 వరద తాకిడికి గురై నష్టపోయిన కుటుంబాలకు, గంభీరావుపేటలో 8 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి సుమారు 5 వేల రూపాయల విలువైన 27 రకాల నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కోదండ రాములు, వైస్ డిస్టిక్ గవర్నర్ బద్రేశం, జోన్ చైర్‌పర్సన్ కోట సతీష్, పిడిజి అనంతుల శివప్రసాద్, జీఎల్‌టి కోఆర్డినేటర్ ఇనగుర్తి రమేష్, ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ బాధ్యులు నందికిషన్, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, పయ్యావుల రామచంద్రం, నాయిని భాస్కర్‌రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, రావుల ముత్యం రెడ్డి, గొర్రె మల్లేష్, పెంజర్ల రవిలు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా వైద్యాధికారిని రజిత



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 24, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గొల్లపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో గల సబ్ సెంటర్లో స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా మండల వైద్యాధికారులు బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ రజిత, డాక్టర్ నయీమా సందర్శించి వైద్య సిబ్బందికి, రోగులకు పలు సుచనలు ఇచ్చారు. రికార్డులను పరిశీలించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల కోసం వైద్య శిబిరాలు నిర్వహిస్తుందన్నారు. అట్టి వైద్య శిబిరాలను వైద్య సిబ్బంది ప్రముఖ డాక్టర్లు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించి, మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా చేయడం జరుగుతుందని, షుగర్, బీపీ, రక్తపరీక్షలు నిర్వహించి మహిళలకు ఆరోగ్యకరమైన సమతుల పోషకహారం, వ్యక్తిగత పరిసరాల పరిశు భ్రతపై వైద్య సిబ్బంది చైతన్యవంతులు చేయాలన్నారు. ఈ వైద్య శిబిరాలను ప్రజలు స్వదినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో పిల్లల డాక్టర్ ఓంకార్ 22 మంది పిల్లలకు, 37 మంది మహిళలకు , 11 మంది మగవారికి వైద్య పరీక్షలు చేసి తగిన మందులు ఇవ్వడం జరిగిందన్నారు.

# నిరుపేద మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 24(జనంసాక్షి) :**
పేదింటి ఆడపడుచులకు అండగా ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ ద్వారా నిరుపేద మహిళల కుటుంబాలను ఆదుకుంటున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. బుధవారం స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ అధ్యక్షతన జరిగిన, మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మున్సిపల్ కు చెందిన షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు 96 మందికి, 96 లక్షల, 11 136 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల, బడుగు బలహీన వర్గాల పార్టీ అని పేదలకు అండగా ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా మహిళా సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, మహిళా గ్రూపుల ద్వారా మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మహిళలను విస్మరించిందని, మహిళలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రానున్న కాలంలో మహిళలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకు పోతామని ఎమ్మెల్యే విజయరమణారావు స్పష్టం చేశారు. లబ్ధిదారులందరికీ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు,అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రి మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, గొల్లపల్లి మాజీ సర్పంచ్ బండారి రమేష్, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, కాంగ్రెస్ నేతలు దుగ్యాల సంతోష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్,అమిరిశెట్టి రాజలింగం,బిరుదు కృష్ణ, కిషోర్, పొన్నం చంద్రయ్య గౌడ్, గుర్రం రాజయ్య గౌడ్, మహమ్మద్ రఫీ క్, దున్నపోతుల రాజయ్య, కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఉస్తం గణేష్,అమిరిశెట్టి తిరుపతి,తొర్రి కొండ ప్రభాకర్,న్యాతరి దేవేందర్, ఆర్ ఐ లు వినోద్, సమ్మయ్య, రెవెన్యూ సిబ్బంది సుకుమార్, సురేందర్, అరుణ్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



## మార్కండే యా దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**దుర్గ మాత చూపు అందరిపై ఉండాలి.:వలస నీలయ్య,మాడూరి ప్రసాద్**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 24(జనంసాక్షి) :**
దుర్గామాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని పూసాల మార్కండేయ దేవాలయ చైర్మన్ వలస నిలయ్య, ప్రముఖ రైస్ మిల్లువ్యాపారి మాడూరీ ప్రసాద్ అమ్మవారిని వేడుకొన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం మార్కండేయ దేవాలయంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వలస నిలయ్య, మాడు రి ప్రసాద్ మాట్లాడుతూ దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. దుర్గామాత దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూసాల గ్రామానికి చెందిన పలువురు మహిళలు దేవాలయ కమిటీ సభ్యులు వలస భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న పూసాల రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులు పరిశీలించిన మునిసిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్.



**సుల్తానాబాద్, 24(జనం సాక్షి):**
కోటి 50 లక్షల రూపాయలతో ముస్తాబవుతున్న పూ సాల రోడ్డు డివైడర్ సెంట్రల్ లైటింగ్ పనులు దాదాపు పూర్తి కావడంతో, రెండు మూడు రోజులలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండి ముస్తాబవుతుంది. బుధవారం మున్సిపల్ సిబ్బంది పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని పూసాల రోడ్డు కోటి 50 లక్షల రూపాయలతో డివైడర్ తో పాటు సెంట్రల్ లైట్ల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి త్వరలో ప్రారంభోత్సవం చేయనున్నట్లు కమిషనర్ తిప్పరాజు రమేష్ తెలిపారు. కాగా కోటి 50 లక్షల రూపాయలతో అత్యాధునికంగా డివైడర్ నిర్మాణం చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో సుల్తానాబాద్ సుందరంగా మారనుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజకుమార్ తో పాటు సూపర్వైజర్ న్యాతరి రాజు,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

**- పద్మశాలీల ఆధ్వర్యంలో సమావేశం**

**- దాసరి ఉష ఆధ్వర్యంలో విగ్రహాల ఏర్పాటు**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తన పదవిని యావదాస్తిని తృణప్రాయంగా వదిలివేసి రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా ఉద్యమించిన ఉద్యమ కెరటం కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జిల్లా నడి బొడ్డున ఏర్పాటు చేసేందుకు పద్మశాలీలు సన్నాహక ఏర్పాట్లను చేపట్టారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని కనుకుల, మున్సిపల్ పరిధిలోని సుల్తానాబాద్ ఎస్విఆర్ ఫంక్షన్ హాల్లో పద్మశాలీల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. పద్మశాలీల ముద్దుబిడ్డ దాసరి ఉష ఆధ్వర్యంలో ఈ నెల 27న కొండ లక్ష్మణ్ బాపూజీ 110 జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని కమాన్ చౌరస్తాలో కొండ లక్ష్మణ్ బాపూజీ నిలువెత్తు కాంసా విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు దాసరి ఉష ముందుకు రావడంతో జిల్లాలోని పద్మశాలీలందరూ ఐక్యంగా సమావేశమై విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఉద్యమ నేత కొండ లక్ష్మణ్ బాపూజీ నీ ప్రతి పద్మశాలి ఆదర్శంగా తీసుకోవాలని లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పద్మశాలీలు తీర్మానించారు జిల్లాలోని అన్ని గ్రామాల పద్మశాలీలు ఈనెల 27న పెద్దపెల్లి లో నిర్వహించే భూమి పూజకు హాజరుకావాలని కనీ విని ఎరుగని రీతిలో పద్మశాలీలు హాజరై ఐక్యతను చాటి కొండా లక్ష్మణ్ ఆశయంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నేతలు పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు పెగడ చందు, పద్మశాలి సంఘం నేతలు పెగడ పరశురాములు, ఆడెపు అంబదాస్, కొండ సత్యనారాయణ, తుమ్మ రాజ్ కుమార్, ఎల్లే శివ,తిరుమల్ దాస్, చిరంజీవి,నందయ్య, మురళి,శ్రీనివాస్,ఎల్లే మహేందర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఎన్నికలకు ముందు ఎన్టీపీసీలో యూనియన్ల మాక్ డ్రిల్..

గోదావరిఖని, జనంసాక్షి :
ఎన్టీపీసీ-రామగుండంలో జరగనున్న యూనియన్ ఎన్నికలకు అధికారులు అవసరమైన అన్ని సన్నాహాలను పూర్తి చేశారు.గురువారం జరుగనున్న ఓటింగ్ ఉదయం 6 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 3:30 గంటలకు ముగుస్తుంది.ఎన్నికలకు సన్నాహాలు చేస్తూ,పోలింగ్ రోజున సంసిద్ధత..సజావుగా నిర్వహించేందుకు పోటీ సంఘాలు మాక్ డ్రిల్ నిర్వహించాయి.ఎన్నికలు గణనీయమైన దృష్టిని ఆకర్షించాయి.మూడు ప్రధాన యూనియన్లు పోటీలో ఉన్నాయి.ప్రతి ఒక్కటి ఉద్యోగుల మద్దతును పొందడానికి చురుకుగా ప్రచారం చేస్తున్నాయి.భద్రత..లాజిస్టికల్ ఏర్పాట్లు ఖరారు చేశారు.యాజమాన్యం స్వేచ్ఛగా..న్యాయంగా ఎన్నికల ప్రక్రియకు హామీ ఇచ్చింది.

## దుర్గాదేవి ఆలయంలో చండీ హెూమం

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే.1సీఎస్పీలోని దుర్గాదేవి ఆలయంలో చండీ హెూమం బుధవారం నిర్వహించారు.దేవి శరన్నవరాత్రులలో భాగంగా దుర్గాదేవి ఆలయంలో చండీ హెూమం చేశారు. ప్రధాన అర్చకుల చేతులమీదుగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.చండీ హెూమంలో సింగరేణి ఆర్జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్, ఆర్జీ-1 ఏరియాకు సంబంధించిన వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని జీఎం లలిత్‌కుమార్ ప్రారంభించారు.కార్మికులు, కార్మిక కుటుంబాలు అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు.

